# నేను రచయితనే

రచన:
"మాధవీలత"
వినయసాహితి సమితి, విజయవాడ.

'నమస్కారం శాస్త్రిగారు!'

డ్రాయింగ్ రూమ్‌ముందు పిలుపు విని కుషన్ కుర్చీలో వారపత్రిక చూస్తూఉన్న నేను పత్రికను క్రిందికి దించి వచ్చిన మనిషిని చూచాను. ఆయన చేతిలోని ఫైలు, ఆకారాన్ని చూడగానే ఏదోఒక పత్రిక సంపాదకుడిలా కన్పించాడు. ప్రతి సమస్కారంచేసి ఎదురుగా ఉన్న సోఫాలో కూర్చోమన్నట్లు చూసాను.

కూర్చుని వచ్చినపని వివరించసాగాడతగాడు. 'శాస్త్రిగారు! మేము ఒక వారపత్రికను స్థాపించబోతున్నాము. మీలాంటి పేరుగల రచయితల నవలలు వారానికి రెండు చొప్పున సీరియల్‌గా ప్రచురించదలచాం, ముందుగా మీ సీరియల్ నవలతో మా పత్రికను స్థాపించదలచాం.'

'పత్రికా సంపాదకులు ఎవరండి?'

'వి. యస్. మూర్తిగారు. వారు సాహిత్యాభిమానులు. క్రొత్త రచయితలకు స్థానమిస్తూ, పేరుగల రచయితల సీరియల్స్ వేస్తూ వత్రిక నడపాలని ఉంది. నా పేరు పాణి. నేను సహాయ సంపాదకుడిగా పనిచేస్తున్నాను. తప్పక మీ నవల మాకు అందించాలి!'

'పాణిగారు! నాకు అసలు తీరుబాటు వుండటం లేదండి. మార్చి నెలాఖరు కావస్తుంది. వ్యాపారానికి సంబంధించిన లెక్కలు డొక్కలు పూర్తి చేయవలసి ఉంది. ఈసారికి అందించలేనండి.'

'అలాగంటే ఎలాగండి? ప్రముఖ రచయితల సీరియల్ లేని పత్రికంటూ ఉందండీ? అదీగాక మీ సీరియల్ ప్రచూరిస్తున్నామంటే, మీ సీరియల్ కోసం కొనే వారు కోకోల్లలు. ఇదివరలో వ్రాసిన రచనలున్నా ఫరవా లేదండి.'

'అలాగే లేండి. మీ మాట త్రోసివేయలేక అంగీకరిస్తున్నాను. పదిరోజులయిన తరువాత రండి. ఇంతలో వ్రాసి ఉంచుతాను.'

'చాల కృతజ్ఞులం. మీ మేలు మరువలేం. ఈ రోజుల్లో విరివిగా పెరిగిపోతున్నవి పత్రికలు. మీలాంటి వారి దయవల్ల ప్రసిద్ధ వారపత్రికల్లో ఒకటిగా మన పత్రిక కూడ స్థానం పొందాలనే కోరికతో కృషిచేస్తున్నాం.'

'సాహితీ సముద్రంలో ఈ పత్రికలన్నీ చిన్న చిన్న పడవలు, మీరు తప్పక సఫలీకృతులవుతాం.'

'మరి పదిరోజులు గడిచినతరువాత వస్తానండి.'అంటూ సాదరంగా ఒక నమస్కారం గావించి వెళ్ళిపోయాడు.

♦ ♦ ♦ ♦

వీధి గుమ్మంవద్ద పోస్టుమాన్ కేకవిని, రామయ్య వెళ్ళి కవరు తీసుకొచ్చాడు. కవరుచించి చదివాడు. సన్మానం చేస్తామంటూ ఒక సాహితీ సమితివారు వ్రాసిపంపిన ఉత్తరం అది – 'మీరు ఉత్తమశ్రేణికి చెందిన రచయితలు. మీరు పాహితీ పిపాససరులకు చేసినకృషి శ్లాఘనీయమైనది. మీకు సన్మానంచేసి కొంతలో కొంత ఐనా ఋణం తీర్చుకోవాలని ఉంది. మీరు అందులకు అంగీకరిస్తారని తలంచుచున్నాం.' ఇంకా మామూలుగా ఉండవలసిన విషయాలెన్నో ఉన్న యందులో.

చదివినపిదప నాలో ఆనందానికి అవధులు లేకపోయాయి. ఒక విధంగా ఆదర్శవంతుల మవటానికిగాను సన్మానానికి నిరాకరిస్తూ జాబు వ్రాస్తే వారే స్వయంగా వచ్చి పొగిడి, బ్రతిమాలుతారు గదా! అప్పుడు అంగీకరిద్దాం. ఒక వేళ నిరాకరించినందులకు చింతిస్తున్నామని జాబువ్రాస్తే-?ఎందుకైనా మంచిది అంగీకరిద్దాం. అవకాశం చిక్కినప్పుడే ఉపయోగించుకోవాలి! వెంటనే లెటర్ ప్యాడ్ తీసి ఉత్తరం ప్రారంభించాను.

ప్రియమైన సాహితీ మిత్రులకు-

మీరు సన్మానంగూర్చి వ్రాసిన కవరు చేరినది. నామీద. నా రచనలపట్ల మీకు అభిమానం కల్గినందులకు ధన్యుడ్ని, మీ కోరిక తీర్చకపోవటం నా అభిమతం కాదు. అందుకనే సన్మానానికి అంగీకరించక తప్పిందికాదు.

ఇట్లు,

మీ శ్రేయోభిలాషి, శాస్త్రి

ఉత్తరం తృప్తి తీర చదివి పోస్టుచేయించాను. ఉత్తరాన్ని చూడగానే సన్మానసభ దృశ్యాలు కళ్ళముందు ఒక రీలులా తిరిగిపోయింది. కాని ఆ సమయంలో ఆ సభ వెనుకనున్న అవ్యక్తమైన వ్యక్తిని మరచి పోలేకపోయాను.

ఇంతలో ఆఫీసు మేనేజరు పెద్ద ఫైలు తీసుకొచ్చాడు. సరుకులవివరాలు, తదితర వ్యాపారానికి సంబంధించిన కాగితాలమీద సంతకాలు పెట్టించుకుని వెళ్ళాడు.

ఫోన్ మ్రోగుతుంది. వెళ్ళి రిసీవర్ ఎత్తాను.

'హల్లో! శాస్త్రిగారేనా మాట్లాడేది. ?

'అవును శాస్త్రినే మాట్లాడుతున్నాను.'

'మేము మద్రాసునుండి వచ్చామండి. మీ రచనలు చదివి మేమెంతో ఆనందిస్తుంటాము. మిమ్మల్ని కల్సుకోవటానికి ప్రయత్నించాం. కాని టైమ్ లేకపోయింది. కనీసం మీ మాటలయినా విందామని...'

మంచిదండి! నా రచనలపట్ల మీకు కల్గిన అభిమానానికి ధన్యుడ్ని.'

'మీరు వ్రాసిన' నేను రచయితనే 'సినిమా తీస్తే చాల బాగుంటుంది.'

'ప్రయత్నించి చూద్దాం. Try and Try అన్నాడు బెర్నార్డ్ షా! మీ అమూల్యమైన సలహాలకు థాంక్స్ అండి, మరి సెలవా ..?' అంటూ రిసీవర్ క్రేడిల్ మీద పెట్టేశాను





Wanted agents to sell our nizam lady tobacco 25 paise packets in all taluks of andhra pradesh.

Please contact for terms and conditions.

NIZAM TOBACCO FACTORY

A. M. ABDUL RAHIMAN ROWTHER & CO.,

P. B. No. 4, PUDUKKOTTAI

(Tamilnadu)


'ఆ నవలను సినిమాగా చిత్రీకరిస్తే ఎంత బాగు టుంది?' అనుకుని, ఆ నవల్ని పొగుడుతూ వ్రాసిన ఉత్త రాల్ని బయటకు లాగి, ఫైల్ లో భద్రపరిచి నవలతో కలిపి, తెలిసిన ఒక సినీ నిర్మాతవద్దకు పంపించాను. ఆ నవల సినిమాతీస్తే నాపేరు సినిమా హాల్ స్క్రీన్ మీద ఆటలాడుతుంది కాబోలు. 'నేను రచయితనే' అన కున్నాను ప్రతిక్షణంలాగే ఆ క్షణం.

ఫొటోలు పంపమని వ్రాసిన అభిమానులందరికిఫొటోల మీద సంతకం చేస్తున్నాను.

'నమస్కారమండి...'

తలఎత్తి చూచాడు. కృష్ణ చేతులు జోడించుకుని ని బడి ఉన్నాడు. నాకు తెలుసు-వాడు పెట్టే నమస్కా బళ్ళో మాష్టారికి శిష్యుడి పెట్టే నమస్కారం లాంటిది పరామర్శించటానికి పోలీసువారు పెట్టే సెల్యూట్ లాటిది కాదు. హృదయంతో పెట్టే నమస్కారమది.

మాసినబట్టలు...అతుకుల చొక్కాలు కృష్ణని వీడ ఆస్తులు. మనిషి నల్లగా ఉన్నా మనసుమాత్రం మ పువ్వు.

'హలో కృష్ణా!నీ కోసమే చూస్తున్నాను. ఒక ప రోజుల్లో మంచి నవల వ్రాసి పట్రావాలి, క్రొత్తగా పత్రిక పెడుతున్నారు. వారు ఇందాకేవచ్చి అడి వెళ్ళారు, ఇతివృత్తం కుటుంబ నియంత్రణమీద అయి ప్రయిజువచ్చే అవకాశం కూడ ఉంటుంది. ఆ నవ పూర్తి చేసి తీసుకురా! ఈ మధ్యలో రానవసరం లేద వచ్చే ఉగాదికి 'వసంతశోభ' మీద కవి సమ్మేళనం గుతుంది. ఒక మంచిగేయం సిద్ధంచేసి ఉంచు.'

'అలాగేనండి! మా అమ్మగార్కి జబ్బుచేసింది, కనీస వందరూపాయలిచ్చి కాపాడండి.'

'వందరూపాయలు నీ జన్మలో తీరుస్తావా ..?'

'శాస్త్రిగారు...!'

చిన్నగా నవ్వేను.

'శాస్త్రిగారు! నేను అప్పుగా అడగటంలేదు. స యంచేయమని ప్రార్థిస్తున్నాను. నేను ఏదైనా ఉద్యో చేసి బ్రతుకుతుంటే మీ ఋణాన్ని తీర్చగలను. నేను మీ మీద ఆధారపడినవాడ్ని.

'కృష్ణా! నీవు అడిగినప్పుడల్లా ఇవ్వటానికి ఇక్క ఏమన్నా మీ తాతదాచిపెట్టిన సొమ్ము ఉందా

# మోటార్లు SRF పంపులు

రాష్ట్ర ప్రభుత్వాలు తక్కావి పద్దతులో మా పంపులు - మోటార్లు రైతులకు ఆమోదించబడినవి.





* స్వల్ప విద్యుచ్ఛక్తితో
* అధికమైన మంచినీళ్లు.
* ఎక్కువకాల మన్నిక.
* శ్రేష్ఠమైన తయారి.
* ఖర్చులో తక్కువ.
* శ్రేష్ఠమైన లోహం.
* నిశ్శబ్దంగా పరుగు.

తయారించువారు

**SRI RENUKA FOUNDRY**

GANAPATHI (P.O) COIMBATORE-6. *(Phone: 24730)*


నాలుగ పిల్లకాన్పుకని నలభై రూపాయలు, మూడవపిల్ల మందులకని ముప్పై రూపాయలు, పెద్ద అమ్మాయిని బళ్లో వేస్తూ పదిరూపాయలు, ఈ ఒక్క సంవత్సరంలోనే ఇచ్చానుగదా! మళ్ళా ఇప్పుడు వందరూపాయలా?' బ్రాహ్మణ్ని అయినా వైశ్యలెక్కలు వల్లించాను.

'శాస్త్రిగారు! మాటవచ్చింది కాబట్టి చెబుతున్నాను. మీరు నెలకు నలభైరూపాయ లిస్తుంటే నేనెలా బ్రతకాలి! నా సర్వస్వం మీకే అంకితం చేసినప్పుడు నాకు మీతప్ప ఎవరున్నారు?

'చాల నేర్చుకున్నావన్న మాట. ఉద్యోగం చేసుకో! ఏమిటో నాకు ఉద్ధరించినట్లు చెబుతావు...!'

'క్షమించండి! మీ ఇంట్లో పనిచేస్తూనే మా అమ్మ మంచం పట్టింది. ఆ దయతోనైన మిమ్మల్ని సహాయం చేయమని ప్రార్థిస్తున్నాను. మీ ఇంట్లోనె పెరిగి, టెన్త్ కాసు పాసయ్యాను!'

మా స్కూలు మాగజైనులో నా కథలు చూచి నాచేత కథలు వ్రాయించుకుని మీ పేరుతో పేపర్లో కు నేవారు. పై క్లాసులు చదవలేక నేను కథలు వ్రాస్తూ మీ కిచ్చి సహాయం పొందుతూ, గమ్మకు కొంతవరకు సహాయం చేస్తున్నానని మురిసిపోయేవాడ్ని, నా పేరుతో పంపే కథలు ఒక్కటీ ప్రచూరమయ్యేవి కావు. శాస్త్రిగారు! ఆ కథలు...నవలలు మీరు మీకు తెలిసిన రచయితచేత సరిచేయించుకుని మీ పేరుతో పత్రికల్లో ప్రజూరింప జేసుకున్నారు. ఒకరోజు మీరు కోరగా, భగవంతుని సన్నిధిలో నారచనలు మీకు అర్పిస్తానని, నా రచనలన్నీ మీ వేనని మాట ఇచ్చాను. నా ఈ నికృష్ట జీవితానికి కారణం_మీకిచ్చిన మాటే!'

పదిహేనేండ్ల ప్రాయంలో జీవితమంటే ఏమిటో తెలియని వయస్సులో ముప్పై ఏండ్లలో ఉన్న మీకు ఇచ్చిన

మాటప్రకారం నా జీవితాన్ని బలిచేసుకున్నాను శాస్త్రి గారు. జీవితం బరువుగా ఉంటుందని, జగత్తిలో జీవితం సముద్రంమీద తేలిపోయె ఓడలా కాకుండా తుఫానులో చిక్కిన పడవలా ఉంటుందని నాకు ఇప్పుడిప్పుడే తెలుస్తున్నాయి.

మాటల్లో పొంగే కవితల్ని చూచి ఒక్కొక్కసారి విస్తుపోయాను. పేపర్లో పేరు చూచుకోవాలని, నేను వ్రాసిన కథలు అచ్చురూపంలో చూస్తూ మురిసిపోవాలని కలలు కన్నాను. ఆ కోరికలు కృష్ణవల్ల తీరాయి. కష్టంచినది ఒకరు. కానుక లందుకున్నది మరొకరు. నలుగురిలో నా పేరు నానింది. స్వాతంత్ర్యసమరంలో స్థాపించబడిన పత్రికలనుండి నిన్న మొన్నటి పత్రికలవరకు ఏదో ఒక కథ నా పేరుమీద నడుస్తుంది. సన్మానాలు జరగబోతున్నాయి. అదృష్టం వరించిన నా పేరుతో ఉన్న కథ సినిమాగా చిత్రీకరించ బడవచ్చు.-

ప్రచురించబడిన నవలలకు వచ్చే పారితోషికం నేనే తీసుకుంటున్నానని. నెలకు నలభైరూపాయలిచ్చి కృష్ణను స్వార్థంగా ఉపయోగించుకుంటున్నానని కృష్ణ అనుకుంటుంటాడు. పాపం! పత్రికల సంగతి తెలియదు. ప్రచురించబడిన పదినెలలకు గాని డబ్బులు చేతికి చిక్కవు. నేను కూడ కృష్ణకు ఆ పారితోషకాలు వచ్చినప్పుడు అదే విలువగల బట్టలు తదితరలు అందిస్తున్నాను. కాని కృష్ణ ఇది అర్థం చేసుకోక బాధపడుతుంటాడు.

నిజమే! ఈ కీర్తిగౌరవం అన్నీ కృష్ణవే! కృష్ణకు జరగవలసిన సన్మానాలు ఈ రోజు నాకు జరగబోతున్నవి.

ఒకరోజు జరిగిన కవితా సదస్సులో ఒక పెద్ద రచయిత నారచనల గూర్చి వివరిస్తూ 'శాస్త్రిగారు ధనవంతులైనా బీదవారి పాట్లను, అనాథుల ఆర్తనాదాల్ని చక్కగా వారిబాధల్ని తనదిగా జేసుకుని వ్రాస్తూ పాత్రలకు జీవం పోస్తారు. ఆకలిమంటలను వర్ణిస్తుంటే ఎవరకైన కళ్ళ వెంబడి నీళ్లు రాకమానవు. అని ఏకకంఠంతో వర్ణించసాగారు. ఆ ఘనత అంతా ఎవరిది?-కృష్ణనది' డబ్బుకు పేద అయినా నీతికిపేదకాని కృష్ణ' ఇంతవరకు 'నన్ను రచయితగానే నిలబెట్టాడు. ఈ సంగతి మా ఇద్దరికి తప్ప ఇంకెవరికీ తెలియదు. తన స్థానంలో పేరు పొందుతున్న గౌరవ మర్యాదలను ఎంత ఓర్పుతో సహించాడు.

నిజానికి కృష్ణచేసిన సహాయం మరవలేనిది నేనుకూడ కృష్ణకు సహాయంచేయాలి! కృష్ణ నాకు దూరమయితే నా పేరుతో సాగే రచనలను ఇంకెవరు కొనసాగిస్తారు-?

కృష్ణఎప్పుడు తన పేరుతో రచనలు పంపుకున్నా పత్రికలువేసే స్థితిలో లేరు. పేరున్న రచయితల సీరియల్స్ కోసం తహతహలాడుతారు. కృష్ణ వ్రాసిన నవలే నా పేరుతో పంపితే చూడకుండానే కళ్ళకద్దుకుని ప్రచూరిస్తారు. ఇది నేటి సాహితీప్రపంచం, కృష్ణను కష్టాలపాలు చేయటం నా కిష్టంకాదు.

పర్సునుండి పదిరూపాయిల నోట్లను పది తీసి కృష్ణచేతి కందించాను. కృష్ణ నిండుగా నవ్వి నాల్గురోజుల్లో నవల వ్రాసిపట్టుకొస్తానంటూ వెళ్ళిపోయాడు. 'నేను రచయితనే' అనుకుంటూ ఆనందంగా నాకోసం చూస్తూ ఉన్న నా స్కూటర్ ఎక్కి క్లబ్ కు బయలుదేరాను.

Tel: "FRACTIONAL" Phone: 24909

- SIMPLE CONSTRUCTION
- RELIABLE OPERATION
- SILENT RUNNING

S K M-Single Phase Motors.

S K P-Self Priming Centripetal Pumps.

S KM/S K P Unit Electric Pumping Sets.

EACH UNIT IS THOROUHLY TESTED BEFORE DESPATCH

FOR DETAILS

PLEASE CONTACT MANUFACTURERS:

SREE KRISHNA FOUNDRY

PAPANAIKENPALAYAM

COIMBATORE-18.